స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఆత్మహత్య

సైబర్ మోసగాళ్ల వేధింపులే కారణం
పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబీకులు

నిజామాబాద్ క్లైం, నవంబర్ 19: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన కన్నయ్యగౌడ్ (35) సైబర్ మోసగాళ్ల వేధింపులతో శనివారం రాత్రి తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై ఫోర్త్ టౌన్ ఎస్సై బీ సంజీవ్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్‌లోని సాయి నగర్‌లో నివాసం ఉండే కన్నయ్య శనివారం రాత్రి తన గదిలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కన్నయ్యకు సైబర్ మోసగాళ్లు న్యూడ్ కాల్ చేసి వేధింపులకు గురిచేశారు. కన్నయ్య ఎన్నికల్లో పోటీ చేస్తుండటంతో ఆయన న్యూడ్ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తామని బెదిరించారు. మనస్తాపం చెందిన కన్నయ్య ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. మృతుడి బావమరిది కే ప్రకాశ్‌గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సంజీవ్ వెల్లడించారు.

మాట్లాడితే.. మార్కులు!

ఇంటర్ ఫస్టియర్ ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ విధివిధానాలు ఖరారు

ప్రశ్నపత్రాల తయారీకి ప్రణాళిక సిద్ధం చేసిన బోర్డు

హైదరాబాద్, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ) : మీరు ఇంటర్ ఫస్టియర్ ఇంగ్లిష్ చదువుతున్నారా! అయితే ఇంగ్లిష్ ప్రాక్టికల్స్‌లో భాగంగా మీకు ఇష్టమైన టీచర్, ఆట గురించి ఒక నిమిషం పాటు మాట్లాడాలి. వారి గురించి మీకు తెలిసిన విషయాలు, ప్రత్యేకతలపై 60 సెకండ్ల పాటు ప్రసంగించాలి. ఇలా చేస్తే మార్కులేస్తారు. ఇలాంటివి 30 అంశాలు ఇస్తారు. వీటిల్లో ఒకదానిని ఎంచుకొని మాట్లాడాలి. ఇంగ్లిష్ ప్రాక్టికల్స్‌లో మూల్యాంకన పద్ధతుల్లో జస్ట్ ఏ మినట్ (జామ్)ఒకటి. ఈ జామ్‌లో భాగంగానే విద్యార్థులు నిమిషం పాటు ప్రసంగించాలి. ఇక రోల్ ప్లేలో భాగంగా ఇద్దరు విద్యార్థులు ఒక నిమిషం లేదా రెండు నిమిషాల పాటు పరస్పరం సంభాషించాల్సి ఉంటుంది. ఉదాహరణకు ఒక దుకాణాదారుడు.. వినియోగదారుల మధ్య సంభాషణను రోల్ ప్లేలో చేయాల్సి ఉంటుంది. కమ్యూనికేటివ్ స్కిల్స్‌లో భాగంగా విద్యార్థి మాటలను ఒకటి లేదా రెండు నిమిషాల పాటు రికార్డుచేస్తారు. దీనికి మార్కులుంటాయి. ఇంటర్ స్థాయిలోనే ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను మెరుగుపరిచేందుకు ఇంటర్‌బోర్డు ఈ విద్యాసంవత్సరం నుంచి ప్రాక్టికల్స్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. విద్యార్థులకు 80 మార్కుల థియరీ, 20 మార్కులకు ప్రాక్టికల్ పరీక్షలుంటాయి. థియరీలో 28 మార్కులు, ప్రాక్టికల్స్‌లో 7 మార్కులు సాధిస్తే ఉత్తీర్ణులైనట్టు లెక్కలోకి తీసుకొంటారు. టొఫెల్, ఐఈఎల్‌టీఎస్ వంటి ప్రతిష్ఠాత్మక పరీక్షలకు పునాది వేసే క్రమంలోనే ఈ నిర్ణయం తీసుకొన్నట్టు అధికారులు తెలిపారు. ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ నేపథ్యంలో ఇంటర్‌బోర్డు రాష్ట్రంలోని 2,600 లెక్చరర్లకు శిక్షణ ఇచ్చింది.

ప్రశ్నల కూర్పు ఇలా..

	ఫస్టియర్ (మార్కులు)	సెకండియర్ (మార్కులు)
సెక్షన్ ఏ	24	40
సెక్షన్ బీ	08	08
సెక్షన్ సీ	48	52
ప్రాక్టికల్స్	20	---
మొత్తం	100	100

అభ్యర్థులకు కలిసొచ్చిన కార్తీక మాసం

- తగ్గిన మద్యం, మాంసం ఖర్చులు

హైదరాబాద్, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల హడావుడి తారస్థాయికి చేరింది. పోలింగ్‌కు 2 వారాల వ్యవధి ఉండటంతో ఓటర్లను ప్రస న్నం చేసుకునేందుకు అన్ని పార్టీల అభ్యర్థులు దూకుడు పెంచారు. కాళ్లకు చక్రాలు కట్టుకొని నియోజకవర్గాల్లో భారీ జనసమీకరణతో ప్రచారం నిర్వహిస్తున్నారు. దీని కోసం రూ.10 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకు ఖర్చు చేయాల్సి వస్తుండటంతో అభ్యర్థులకు తడిసి మోపెడవుతున్నది. ఇప్పటికే హుజూర్‌నగర్, మునుగోడు, హుజూరాబాద్, నాగార్జునసాగర్, దుబ్బాక ఉప ఎన్నికల సమయంలో మద్యం ఏరులై పారింది. డబ్బులు ఇవ్వలేదని ప్రజలు బహిరంగంగానే విమర్శలు చేసిన ఉదంతాలున్నాయి. కానీ, ఈ నెల 14 నుంచి డిసెంబర్ 12 వరకు కార్తీక మాసం కావడంతో అభ్యర్థులకు కాస్త కలిసొచ్చింది. కార్తీక మాసంలో హిందువులు నిష్ఠగా పూజలు చేస్తారు. చాలా మంది మద్యం, మాంసం ముట్టుకోరు. సాధారణంగా ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు తమ వెంట ఉన్న వారికి మద్యం, బిర్యానీలు అందివ్వాల్సి ఉంటుంది. ఇప్పుడు కార్తీక మాసం వల్ల ఈ ఖర్చులో కొంత తగ్గడంతో అభ్యర్థులు కాస్త ఊపిరి పీల్చుకుంటున్నారు.



హైదరాబాద్‌లో డ్రాపర్ స్టార్టప్ హౌస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్ర ఐటీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్ తదితరులు

డ్రాపర్ స్టార్టప్ హౌస్ కార్యాలయం ప్రారంభం

కోవర్కింగ్ స్పేస్‌లకు హైదరాబాద్ అత్యంత అనుకూలం: జయేశ్ రంజన్

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరం ఐటీ, ఐటీఈఎస్ కంపెనీలకే కాకుండా స్టార్టప్ కార్యకలాపాలకు ప్రధాన కేంద్రంగా మారిందని ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్ చెప్పారు. డ్రాపర్ స్టార్టప్ హౌస్ కంపెనీ హైదరాబాద్‌లో కొత్తగా ఏర్పాటుచేసిన కోవర్కింగ్ ఆఫీస్ స్పేస్ కార్యాలయాన్ని టీ హబ్ సీఈవో ఎంఎస్ రావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ప్రపంచవ్యాప్తంగా కోవర్కింగ్ ఆఫీస్ స్పేస్ కార్యాలయాలను కలిగిన డ్రాపర్ స్టార్టప్ హౌస్ 22 చోట్ల నిర్వహిస్తున్న వాటిల్లో హైదరాబాద్ సెంటర్ అతి పెద్దదని తెలిపారు.

శోభాయమానంగా పద్మావతి అమ్మవారి పుష్పయాగం

హైదరాబాద్, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ) : ఏపీలో తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో పుష్పయాగం శోభాయమానంగా జరిగింది. కార్తీక బ్రహ్మోత్సవాలు ముగిసిన అనంతరం ఆదివారం సాయంత్రం ఈ పుష్పయాగం నిర్వహించారు. వైదికుల చతుర్వేద పారాయణం నడుమ చామంతి, వృక్షి, సంపంగి, గన్నేరు, రోజా, మల్లెలు, మొల్లలు, కనకాంబరాలు, తామర, కలువ, మొగలి, మానుసంపంగి వంటి 12 రకాల పుష్పాలు, మరువం, ధమనం, బిల్వం, తులసి, కదిరి పచ్చ వంటి ఆరురకాల పత్రాలతో అమ్మవారికి పుష్పాంజలి చేపట్టారు. అమ్మవారి నిత్యకైంకర్యాల్లో, బ్రహ్మోత్సవాల్లో లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. కార్యక్రమంలో టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి దంపతులు, జేఈవో వీరబ్రహ్మం దంపతులు, ఆలయ డిప్యూటీ ఈవో గోవింద రాజన్, గార్డెన్ డీడీ శ్రీనివాసులు, ఏఈవో రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఆదివారం నిర్వహించిన బీజేపీ సభలో నడ్డా ప్రసంగిస్తున్న సమయంలో ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీలు

చేవెళ్లలో బీజేపీ సభ ఫ్లాప్

జనంలేక ఖాళీ కుర్చీల దర్శనం • పసలేని జేపీ నడ్డా ప్రసంగం

రంగారెడ్డి జిల్లా, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా చేవెళ్లలోని కేవీఆర్ గ్రౌండ్‌లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొన్న విజయ సంకల్ప సభ అట్టర్ ఫ్లాప్ అయ్యింది. సభకు పెద్ద ఎత్తున జనాన్ని తీసుకువచ్చేందుకు బీజేపీ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. మధ్యాహ్నం 3 గంటలకు సభ వేదిక వద్దకు వచ్చిన జేపీ నడ్డా.. ఖాళీ కుర్చీలను చూస్తూనే ప్రసంగాన్ని కొనసాగించారు. ప్రసంగంలో కొత్తదనం ఏమీ లేకుండా ఎప్పటిలాగే తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలతో సరిపెట్టారు. అయినా జనం నుంచి పెద్దగా స్పందన కనిపించలేదు. వచ్చిన వారు కూడా సభ అయిపోయే వరకు ఉండకుండా మధ్యలోనే వెళ్లిపోయారు. నడ్డా ప్రసంగంలో పస లేకపోండం, ఏదో చెబుతారనుకుంటే ఏమి చెప్పకుండా ప్రసంగాన్ని ముగించారని అక్కడున్న నేతలే గొనుక్కున్నారు.

2014లోనే అత్యధిక పోలింగ్

నాడు 74.20% నమోదు • ఈ సారి పెరుగుతుందని అంచనా

హైదరాబాద్, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ): తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నేపథ్యంలో 2014లో జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో అత్యధికంగా 74.20% పోలింగ్ నమోదైంది. 1983 నుంచి 2018 వరకు జరిగిన సాధారణ ఎన్నికల్లో అదే అత్యధిక పోలింగ్ శాతం. 1983 నుంచి జరిగిన 9 ఎన్నికల్లో సాధారణ ఎన్నికల ఓటింగ్ సరళిని పరిశీలిస్తే సగటున 67.57% పోలింగ్ నమోదైంది. ఈ సారి అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందనే అంచనాలున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 3.26 కోట్ల ఓటర్లు ఉన్నారు. ఈసారి ఓటర్ల జాబితాను ప్రక్షాళన చేశారు. చనిపోయినవారి పేర్లు తొలగించడం, ఒకటికి మించిన నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉన్న వారిని గుర్తించి వారి కోరిక మేరకు ఏదో ఒకచోటనే ఓటర్ల జాబితాలో పేరు ఉంచి, మిగతా చోట్ల తొలిగించడం లాంటి చర్యలు చేపట్టారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అనర్హుల ఓట్లను తొలిగించారు. దీనికితోడు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరుతూ ప్రచారం చేస్తున్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు కూడా పోలింగ్ శాతం పెంపుదలపై దృష్టి సారించారు. దివ్యాంగులు, 80 ఏండ్లు దాటిన వారికి ఇంటి వద్దనే ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఇందులో భాగంగా 28 వేల మంది ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారు.

గతంలో పోలింగ్ శాతం వివరాలు

సంవత్సరం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
2018	2,80,75,912	2,05,99,739	73.37
2014	6,49,34,138	4,81,77,984	74.20 (ఉమ్మడి రాష్ట్రం)
2009	5,78,92,259	4,18,98,927	72.37
2004	5,11,46,498	3,57,80,385	69.96
1999	4,96,54,389	3,43,34,842	69.15
1994	4,47,25,091	3,17,63,466	71.02
1989	4,24,48,805	2,98,99,530	70.44
1985	3,45,87,372	2,33,70,750	67.57
1983	3,18,46,694	2,15,60,642	67.70

భారత్‌కు వస్తుండగా ఎర్ర సముద్రంలో నౌక హైజాక్

న్యూఢిల్లీ, నవంబర్ 19: టర్కీ నుంచి భారత్‌కు బయలుదేరిన ఒక సరుకు రవాణా నౌకను యెమెన్‌కు చెందిన హౌతి తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో హైజాక్ చేశారు. 50 మంది నావికా సిబ్బందితో వస్తున్న ఈ నౌకలో ఇజ్రాయెల్ సహా వివిధ దేశాలకు చెందిన వారున్నారు. అయితే ఇందులో భారతీయులు ఉన్నదీ లేనిదీ తెలియరాలేదు. బ్రిటిష్ కంపెనీకి చెందిన ఈ నౌకను జపాన్‌కు చెందిన కంపెనీ నిర్వహణా బాధ్యతలు చూస్తున్నది. ఈ హైజాక్‌ను ఇజ్రాయెల్ దేశం తీవ్రంగా ఖండించింది. కాగా, ఇరాన్ మద్దతు ఉన్న హౌతీలు ఎర్ర సముద్రదంలో ఇజ్రాయెల్ సంబంధిత నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు. హమాస్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆపనంత వరకు తాము కూడా నౌకలపై దాడులు కొనసాగిస్తూనే ఉంటామని హౌతీలు స్పష్టం చేశారు.

ఆర్‌బీఐ మాజీ గవర్నర్ వెంకటరమణన్ కన్నుమూత

న్యూఢిల్లీ: ఆర్‌బీఐ మాజీ గవర్నర్ ఎస్.వెంకటరమణన్ కన్నుమూశారు. 92 ఏండ్ల వెంకటరమణన్ స్వల్ప అస్వస్థతతో శనివారం మృతి చెందినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఐఏఎస్ అధికారి అయిన వెంకటరమణన్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 18వ గవర్నర్‌గా 1990 డిసెంబర్ నుంచి 1992 డిసెంబర్ వరకు పని చేశారు. ఫైనాన్స్ సెక్రటరీగా, కర్ణాటక ప్రభుత్వ సలహాదారుగా వ్యవహరించారు.





SUPER HIT... నేడే చూడండి
సప్త సాగరాలు దాటి SIDE-B
RAKSHIT SHETTY - RUKMINI VASANTH - CHAITHRA J ACHAR
A FILM BY HEMANTH M RAO & TEAM
PRODUCTION HOUSE PARAMVAH PICTURES
సంధ్య 35 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
కోణ్కార్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ 35 - అంబర్‌పేట్ 11.15,2.15
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.30
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
AMB గచ్చిబౌలి 10.40,12.55,4.35,10.15
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.15,6.15
అమీర్‌పేట్ 10.40,1.40,7.35,10.30PM
రంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,9.30
PRASADS ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 8.00, 11,.30,10.30, కన్నడ : 8.00,2.15,7.45
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 12.10,11.15
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 4.00,10.40
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 4.45,11.00
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,4.30,10.50
Cinépolis సుధ - శాలిబండ 11.00,8.05
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.25,4.30,11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.10,7.50,10.40
PVR ఫోరంమాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,8.00,11.00
INOX బి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.20,1.20,7.20,10.40
PVR గలేరియా - పంజాగుట్ట 4.30,8.00,11.00
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ10.30,1.15,7.50
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 2.00,4.10,10.50
INOX పత్వావెక్టిప్ మాల్ - కవాడిగూడ 1.50,7.40,10.30
PVR పివిఆర్ - మూసారంబాగ్ 1.10,7.50,10.50
INOX అశోక - వై.జంక్షన్ 10.40,1.40,7.40,10.40
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.30,10.20
AMB మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,4.50,10.30
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.35,4.20,10.50
AMB మీరజ్ - ఐడిపిఎల్ 11.10,2.10,8.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.40,7.50,10.50
AMB మీరజ్ - చందానగర్ 11.10,4.50,10.30
PVR ఎఫ్2 ఎ/సి - మల్లాపూర్ 1.40,7.50
AMB రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00,7.20
Cinépolis మంజీర మాల్ - కూకట్‌పల్లి 1.4510.45
AMB లక్ష్మీనరసింహ - మియాపూర్1.00,7.20
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.30,10.40
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.45,4.00,10.30
PLATINUM ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.30,1.00,7.15,10.55
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.20,7.25,10.15
ASIAN పీవీఆర్ స్క్వేర్ - ఉప్పల్ 10.15,4.25,7.35,10.35
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి 10.15,4.35,7.15,10.45
GPR జీపీఆర్ - కూకట్‌పల్లి 10.45,1.45,7.45,10.45
ASIAN రాధిక - కాప్రా 10.30,4.30,10.25
ASIAN పీవీఆర్ ప్లానెట్ - కొంపల్లి 10.50,7.20,10.15
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00,4.00
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 10.30,7.30,10.40
ASIAN శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.30
ASIAN షా కాంప్లెక్స్ ఎ/సి - చింతల్
PLATINUM ప్లాటినమ్ - గచ్చిబౌలి9.00,2.00,5.15,7.45,10.55
JP జెపి - చందానగర్ 10.15,4.25,7.35,10.35
ఏషియన్ జెమిని - వరంగల్
శివ ఎ/సి - కరీంనగర్
మహేశ్వరి - కొత్తగూడెం
SVC విటి మల్టీప్లెక్స్ - గద్వాల్
పివిఆర్ యస్2 - వరంగల్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
ఊర్వశి - గోదావరిఖని
విష్ణురామ్ ఎ/సి - కోదాడ
అశోక ఎ/సి - హన్మకొండ
ముక్తాశ్రీనివాస - కరీంనగర్
ప్రియా 70 - కామారెడ్డి
జిహెచ్ఆర్ ఎ/సి - కోదాడ
ఏషియన్ గీతా - నిజామాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆద